విజయవాడ వార్త

విసిగా ప్రొఫెసర్ రాజశేఖర్ బాధ్యతల స్వీకారం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు28, ప్రభాత వార్త: ఆచార్య నాగార్జున వర్సిటీ 17వ వైస్-చాన్సలర్‌గా ప్రొఫెసర్ రాజశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. అంగరంగ వైభవంగ జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు, ఉద్యోగులు, అభిమానుల ర్యాలీ కోలాహలంగా జరిగింది. రాజశేఖర్‌కు అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళి అర్పించి, సీఎం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆచార్య నాగార్జునుడు, మహాత్మా గాంధీ, బాబూ జగ్జీవన్‌రాం, మహాత్మా పూలే, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, భారతరత్న ఏపిజె అబ్దుల్ కలాం, వైస్,రాజశేఖర్ రెడ్డిల కాంస్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఉదయం 11గం.లకు వైస్-ఛాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించారు. రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, సిడిసి డీన్ మధుబాబు, సిడిఇ డైరెక్టర్ నాగరాజు, పీజీ అడ్మిషన్ల డైరెక్టర్ ఉదయకుమార్, ప్రిన్సిపాల్స్ సిద్దయ్య, శ్రీనివాసరెడ్డి, పాలకమండలి సభ్యులు సరస్వతీ రాజుఅయ్యర్, డాక్టర్ అలీ, పి.వి.కృష్ణ, గురవయ్య, ఇంజనీర్ కుమార్‌రాజా, అసిస్టెంట్ ఇంజనీర్ కంకణాల సుబ్బారావు తదితరులు వీసికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విభాగాల వారీగా ఆయా విభాగాల అధ్యాపకులు, ఉద్యోగులు వీసికి పుష్పగుచ్చాలు ఇచ్చారు.

అసాధారణ కవి జాషువా: మంత్రి అంబటి

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త : తెలుగు కవిత్వంలో అసాధారణ కవి గుర్రం జాషువా అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబబు పేర్కొన్నారు. మహాకవి గుర్రం జాషువా 127వ జయంతి వారోత్సవాల్లో భాగంగా నగరం పాలెంలోని జాషువా విగ్రహం వద్ద జాషువా కళాపీఠం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జాషువా జయంతి ఘనంగా జరిగింది. సభకు ఎస్సీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు వేడి బాబురావు, వైసీపీ రాష్ట్ర నాయకులు కట్టెపోగు ఉదయభాస్కర్‌లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దళితుల జీవన స్థితిగతులు దుర్భరంగా ఉన్న రోజుల్లోనే మహాకవి జాషువా అద్భుతమైన కవిత్వాన్ని సృజించారన్నారు. ఆయన రచించిన పద్యాలు పండితులు నుండి పామరుల వరకు ప్రతిఒక్కరూ పాడుతుంటారన్నారు. ఈ ఘనత ఒక్క మహకవి గుర్రం జాషువాకే దక్కుతుందన్నారు. ఆంధ్రా మేధావుల ఫోరం కన్వీనర్ చలసాని శ్రీనివాస్ మాట్లాడుతూ మహాకవి గుర్రం జాషువా సభలు ఎక్కడ నిర్వహించిన తాను వెళ్తుంటానని ఇది తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ జాషువా కళాపీఠం ఆధ్వర్యంలో 127వ జయంతి వారోత్సవాలను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. జాషువా సాహిత్యాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకే తమ జాషువా కళాపీఠం లక్ష్యమని తెలిపారు హార్మోనిస్తు ఎస్ఎ సలీంబాబును ప్రత్యేకంగా మంత్రి అంబటి రాంబాబు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో దళిత బహుజన ప్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరివి వినయ్‌కుమార్, జొన్నలగడ్డ శ్రీకాంత్, వైసీపీ రాష్ట్ర నాయకులు అత్తోట జోసఫ్, హాయ్ బ్రో మన జేఏసి రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు, అన్నవరపు నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అమెరికాకు వెళ్దామనుకుని.. జైలుకెళ్లాడు..

గుంటూరు క్రైం, సెప్టెంబరు 28, ప్రభాతవార్త: అతను మొదట హైదరాబాద్‌లో యానిమేషన్ కోర్సు చదివాడు. అనంతరం ఎంఎస్ చేయడం కోసం అమెరికా వెళ్లాలని కలలుకన్నాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల అతని కలలు కలగానే మిగిలిపోయాయి. దొంగతనాలు చేసైనా సరే అగ్రరాజ్యంలో అడుగుపెట్టాలని ఆశ పడ్డాడు. వెంటనే చోరీలకుఅలవాడు పడ్డాడు. పోలీసులకు చిక్కడంతో అమెరికా వెళ్లాల్సిన ఆ యువకుడు చివరకు జైలుకు వెళ్లాడు. బుధవారం గుంటూరు పట్టాభిపురం స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను సీఐ రాజశేఖరరెడ్డి వెల్లడించారు. ఆయన మాటల్లోనే... కృష్ణాజిల్లా నందిగామ మండలం ఐతవరం గ్రామానికి చెందిన కాకాని మనోజ్‌కుమార్ యానిమేషన్ కోర్సు నేర్చుకున్నాడు. ఎలాగైనా డబ్బులు సంపాదించాలనే కుతూహలంతో గుంటూరు నగర శివారులోని ఒక అపార్ట్‌మెంట్‌లో మిత్రుల వద్దకు వచ్చాడు. వారితో కలసి ఉంటూ మైనర్ యువకుని సాయంతో చోరీలకు అలవాటు పడ్డాడు. మొదట హైదరాబాద్‌లో వోగో యాప్ ద్వారా బైక్‌లను దొంగిలించాడు. మరళా జూమ్ యాప్ ద్వారా కారును అపహరించాడు. అలాగే గుంటూరులో మూడు బైక్‌లను అపహరించాడు. వాటి సాయంతో మహిళల మెడలో గొలుసులను అపహరించాడు. ఇతనిపై హైదరాబాద్‌తో పాటుగా గుంటూరు, విజయవాడ పోలీసుల స్టేషన్లలో కేసులు ఉన్నాయి. ఎలాగైనా నిందితున్ని పట్టుకోవాలని సీఐ రాజశేఖర్‌రెడ్డి నిర్ణయించి సిబ్బంది సాయంతో చాకచక్యంగా అతని కదలికలు గుర్తించి స్టేషన్ పరిధిలో అరెస్ట్ చేశారు. అతని నుంచి 76 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటుగా 3 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వివరించారు. కేసులో ప్రతిభ కనబరచిన సిబ్బందిని ఆయన అభినందించారు. సమావేశంలో ఎస్సైలు భరత్, భాగ్యరాజ్, హెచ్‌సీలు ప్రసాద్, కోటేశ్వరరావు, కానిస్టేబుల్ హనుమంతరావు, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

తెలుగు అక్షరాలకు వన్నెతెచ్చిన గుర్రం జాషువా

గుంటూరు విద్య, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త : ఆధునిక సమాజంలో తనపై రుద్దబడ్డ ఆచార వ్యవహారాలకు తనకాలం నుండి రాలిన అక్షరాన్ని ఆయుధంగా చేసుకొని కవిత్వానికే వన్నెతెచ్చిన

మహాకవి గుర్రం జాషువా అని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ తెలిపారు. బుధవారం అరండల్‌పేటలో భీమ్ భారత్ కార్యాలయంలో మహాకవి గుర్రం జాషువా 127వ జయంతి మహోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి భీమ్ భారత్ జిల్లా మహిళా నాయకురాలు రావినూతల కమలకుమారి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాగళ్ళ ప్రకాష్ మాట్లాడుతూ గుంటూరు జిల్లా వినుకొండ సమీపంలోని చాట్రగడ్డపాడు గ్రామంలో వీరయ్య లింగమ్మలకు రెండో కుమార్డు గుర్రం జాషువా 1895 సెప్టెంబర్ 28న దృవతార మహాకవి సామ్రాట్ గుర్రం జాషువా జన్మించారన్నారు. ఎస్సీ, ఎస్టీ, యూనియన్ రాష్ట్ర జిల్లా నాయకులు అంకం శ్యామ్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల వీరాసా స్వామి, జి.పోతురాజు, భీమ్ భారత్ రాష్ట్ర నాయకులు దాసరి నాగరాజు, బోరుగడ్డ విషన్‌రాజు, భీమ్ భారత్ జిల్లా నాయకులు యరగుట్ల సుజాతరావు, చేవూరి కోటేశ్వరమ్మ, తదితరులు ప్రసంగించారు.

కెనరా బ్యాంక్ Canara Bank
పెనమలూరు (బ్రాంచ్ (13755)
9-109/1, ఎమ్.ఎస్.ఆర్.ప్లాజా, విజయవాడ రోడ్డు, పెనమలూరు. ✆ 9440905187

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టం" గా పిలవబడును) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత(లు): శ్రీ వాటిపల్లి అడ్డునరావు** వారిని నోటీసులో ఉదహరించబడిన చెల్లించవలసిన బకాయిసొమ్ము **రూ.29,92,633.80/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల తొంభై రెండు వేల ఆరు వందల ముప్పై మూడు రూపాయలు మరియు ఎనభై పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **21/06/2022**న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **26-09-2022 తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత, హామీదారు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత, హామీదారు మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి తేది. 21-09-2022 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.30,37,833.60 (అక్షరాల ముప్పై లక్షల ముప్పై ఏడు వేల ఎనిమిది వందల ముప్పై మూడు రూపాయలు మరియు అరవై పైసలు)** + నష్ట, ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:

కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్-రిజిస్ట్రీ, పెనమలూరు మండలం, పోరంకి గ్రామపంచాయితీ ఏరియా, పోరంకి గ్రామం, ఆర్.ఎస్.నెం. 313/1ఎ, 313/1బి, 313/2, 313/3ఎ, 313/3బి, ఎల్.పి. నెం. 70/2009, ఫ్లాట్ నెంబు. 6,7,11,12 మొత్తం 1152.21 చ॥గ॥ లేదా 963.39 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు ఉమ్మడి వాటా 46.08 చ॥గ॥ లేదా 38.52 చ॥మీ॥ స్థలం. **హద్దులు:** తూర్పు: 33.0 అ॥ వెడల్పు రోడ్డు – 92.0 అ॥, దక్షిణం: ఫ్లాట్ నెంబు. 8,10 లో ఆస్తి – 115.0 అ॥, పడమర: 33.0 అ॥ వెడల్పు రోడ్డు–88.0 అ॥, ఉత్తరం: 40.0 అ॥ వెడల్పు రోడ్డు–115.0 అ॥ మరియు పైన తెలిపిన మొత్తం స్థలంలోనున్న "పి.ఆర్.జి. సమైక్య రెసిడెన్సీ" అపార్ట్‌మెంట్, 1వ అంతస్తు నందు 940 చ॥అ॥ ఫ్లింత్ ఏరియా కలిగిన **ఫ్లాట్ నెం.104** అన్ని సౌకర్యాలు మొ॥ వాటితో. **హద్దులు:** తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం, పడమర: లిఫ్ట్ మరియు శూన్యాకాశం, ఉత్తరం: ఉమ్మడి వరండా.

తేది: 26-09-2022
ప్రదేశం: పెనమలూరు
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

గుర్రం జాషువా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

ఎపి పోలీసుశాఖకు 189 అవార్డులు

రాష్ట్రానికే గర్వకారణం

గుంటూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి: పోలీసుశాఖ పూర్తి పారదర్శకంగా సమన్వయంతో పనిచేయాలని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ జాతీయ సంస్థల నుంచి 189 అవార్డులను మూడు సంవత్సరాల్లో తీసుకోవటం జరిగిందని, క్రమశిక్షణ కలిగిన సైనికులుగా పనిచేయటం వలన పోలీసు శాఖకు దక్కిన గౌరవమని రాష్ట్ర హోం శాఖ, విపత్తుల నిర్వహణ శాఖమంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. పోలీసు శాఖకు దక్కిన ఈ గౌరవం దేశంలోని ఇతర రాష్ట్రాలు కూడ ఆదర్శంగా తీసుకోవటం జరుగుతోందన్నారు. బుధవారం మంగళగిరి 6వ బెటాలియన్‌లో జరిగిన 20వ బ్యాచ్‌కు చెందిన డాగ్

-రాష్ట్రానికి, సిఎంకు మంచి పేరు తెచ్చేలా పనిచేయండి
-రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత
- మంగళగిరి 6వ బెటాలియన్‌లో ఘనంగా 20వ బ్యాచ్ డాగ్ స్క్వాడ్ (కెనైన్) పాసింగ్ అవుట్ పెరేడ్

స్క్వాడ్ (కెనైన్) పాసింగ్ అవుట్ పెరేడ్ కార్యక్రమానికి మంత్రి వనిత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి వనిత మాట్లాడారు.. పోలీసు శాఖలోఎన్నో విభాగాలు ఉన్నప్పటికీ ఇంటెలిజెనన్స విభాగం ప్రత్యేకమైందన్నారు. ఆ విభాగంలోని నాలుగు జాతులకు చెందిన 35 జాగిలాలకు 8 నెలల శిక్షణ పూర్తి అయిన సందర్భంగా పాసింగ్ అవుట్ పెరేడ్ నిర్వహించి, విధులకు పంపించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమం అభినందనీయమని అన్నారు. ఎక్కడైనా నేరం జరిగితే, నేర విచారణకు కావాల్సిన ఎవిడెన్స్‌ను సంపాదించటాలంటే డాగ్ స్క్వాడ్‌ను వినియోగించాలని, జాగిలాలకు శిక్షణ ఇవ్వటంతో అధికారులు శ్రద్ధతో, నిబద్ధతతో, క్రమశిక్షణతో పనిచేసి వాటిని ఇవాల్టి నుంచి

విధులు నిర్వర్తించటానికి పంపిన అధికారుల కృషి అభినందనీయమని అన్నారు.. రాష్ట్ర సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల భద్రత పట్ల కూడ ఒక మంచి నిర్ణయం తీసుకుని సంస్కరణలు తీసుకువచ్చి దిశ చట్టాన్ని రూపొందించటంతపాటు దిశ యాప్, సైబర్‌మిత్ర యాప్‌లు తీసుకుని రావటంలో పోలీసుశాఖ కృషి ఉందన్నారు.. మహిళలకు ఏ సమస్య వచ్చినా స్పందించే యంత్రాంగాన్ని రూపొందించటం జరిగిందన్నారు. దిశ యాప్‌ను ఒక కోటి 30లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకుని ఉపయోగించుకోవటం వల్ల ఎంతోమంది మహిళలు పోలీసు రక్షణలో కొనసాగుతుండటం జరుగుతోందన్నారు.. మన రాష్ట్రంలో పోలీసు శాఖ ఎంత అవసరమో అందరికీ తెలుసునని ఎలాంటి ఇబ్బందికర సంఘటనలు జరిగినా, విపత్తులు జరిగినా పోలీసు శాఖ ముందుంటుందని, రాష్ట్రానికి , సిఎంకు మంచి పేరు తెచ్చేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరుతున్నానని అన్నారు. ఇవాళ 8 నెలల కాలం జాగిలాలకు శిక్షణ ఇచ్చి విధులకు పంపిస్తున్న అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. అనంతరం 20 బ్యాచ్ జాగిలపు శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన జాగిలాలకు అవార్డుల ప్రదానం చేశారు.. కార్యక్రమంలో హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరీష్‌కుమార్ గుప్తా, ఇంటలిజెన్స్ డిజి సీతారామాం జనేయులు, గుంటూరు రేంజ్ డిఐజి త్రివిక్రమ వర్మ, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం

గుంటూరు, సెప్టెంబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి: జిల్లాలో పేదలందరికీ ఇళ్ళ పథకం లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేలా తహశీల్దార్లు, ఎమ్డీఓలు, హౌసింగ్ అధికారులు సమన్వం చేసుకుంటూ ప్రణాళిక ప్రకారంచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ప్రత్యేక అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ అభివృద్ధి కార్యక్రమాలపురోగతిపై సబ్‌కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్లు, ఎమ్డీఓలు, ఎంఇఓలు, హౌసింగ్,

అధికారులకు కలెక్టర్ ఆదేశం

పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెనన్స ద్వారా సమీక్షించారు. పేదలందరికీ ఇళ్ల పథకం ద్వారా మంజూరుచేసిన ఇళ్ల నిరనఆమణాలను అక్టోబర్ 31 నాటికి నూరుశాతం బేస్మెంట్ లెవల్‌కు వచ్చేలా, డిసెంబర్ మాసాంతానికి నిర్మాణాలు పూర్తయేల్యా లేఅవుట్ల వారీగా ప్రతివారం అధిగమించే లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో రూపొందించిన ప్రణాళికను గురువారం సాయంత్రం నాటికి అందించాలన్నారు. ఇళ్ల నిర్మాణాల్లో ప్రతివారం స్పష్టమైన పురోగతి కన్పించేలా మండలస్థాయి అధికారులు, హౌసింగ్ అధికారులు ప్రత్యేకాధికారులు కృషిచేయాలన్నారు. లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ఉత్పన్నమయ్యే చిన్ని సమస్యలను క్షేత్రస్థాయి అధికారులతో ఎప్పటికపుడు చర్చించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, డిప్యూటీ కలెక్టర్ భాస్కర్‌నాయుడు, పంచాయతీ రాజ్ ఎస్ఇ బ్రహ్మయ్య, హౌసింగ్ ఇఇ శంకరరావు, డిపిఓ కేశవరెడ్డి, డిఇఓ శైలజ పాల్గొన్నారు.

గుంటూరుజిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసిన శిక్షణలో ఉన్న అసిస్టెంట్ కలెక్టర్లు

గుంటూరులో జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు, ఇతర నేతలు

కెనరా బ్యాంక్ Canara Bank
ఉయ్యూరు బ్రాంచ్ (13741)
ఉయ్యూరు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్.
☎ 08676-233030, 9491309297

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002) (ఇకమీదట "చట్టం" గా పిలవబడును) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత(లు): శ్రీమతి మేడికొండ ప్రియ భాను శ్రీ, శ్రీ మేడికొండ శివరామ కృష్ణ ప్రసాద్** వారిని నోటీసులో ఉదహరించబడిన చెల్లించవలసిన బకాయిసొమ్ము **రూ.18,73,683.49/- (అక్షరాల పదహనిమిది లక్షల డబ్బై మూడు వేల ఆరు వందల ఎనభై మూడు రూపాయలు మరియు నలభై తొమ్మిది పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా కోరుతూ తేది **12/04/2021**న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని **26-09-2022 తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీత, హామీదారు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత, హామీదారు మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి తేది. 21-09-2022 నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.20,86,866.66 (అక్షరాల ఇరవై లక్షల ఎనభై ఆరు వేల ఎనిమిది వందల అరవై ఆరు రూపాయలు మరియు అరవై ఆరు పైసలు)** + నష్ట, ఛార్జీలు కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13 (8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

స్థిరాస్తి వివరములు:

ఐటమ్ నెం.1: కృష్ణా జిల్లా, ఉయ్యూరు సబ్-రిజిస్ట్రీ, ఉయ్యూరు మండలం, ఉయ్యూరు నగర పంచాయితీ ఏరియా, ఆర్.ఎస్.నెం. 648, 649, 993, ఫ్లాట్ నెంబు. 36, 37, 39, ఫ్లాట్ నెం. 38లో దక్షిణం వైపు భాగం 1100 చ॥గ॥ విస్తీర్ణంలో భాశీ స్థలం. **హద్దులు:** తూర్పు: 33.0 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: 40.0 అ॥ వెడల్పు రోడ్డు, పడమర: ఫ్లాట్ నెంబు. 35,40 లలో ఆస్తి, ఉత్తరం: 2వ ఐటమ్ స్థలం.
ఐటమ్ నెం.2: కృష్ణా జిల్లా, ఉయ్యూరు సబ్-రిజిస్ట్రీ, ఉయ్యూరు మండలం, ఉయ్యూరు నగర పంచాయితీ ఏరియా, ఆర్.ఎస్.నెం. 648, 993, 649, ఫ్లాట్ నెం. 38 ఉత్తరం వైపు భాగం, ఫ్లాట్ నెం. 39లో ఉత్తరం వైపు భాగం, మొత్తం 88.88 చ॥గ॥ భాశీ స్థలం. **హద్దులు:** తూర్పు: 33.0 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెం. 38,39లోని దక్షిణం వైపు భాగం, పడమర: ఫ్లాట్ నెం. 40 లలో ఆస్తి ఉత్తరం: 33.0 అ॥ వెడల్పు రోడ్డు. **రెండు ఐటమ్స్ కలిపి మొత్తం 1188.88 చ॥గ॥ స్థలంలో అవిభాజ్యపు ఉమ్మడి వాటా 39.62 చ॥గ॥ లేదా 33.13 చ॥మీ॥ విస్తీర్ణం గల స్థలం.**
పైన తెలిపిన మొత్తం స్థలంలోని "శ్రీ నిలయం" అపార్ట్‌మెంట్, 1వ అంతస్తు నందు 888 చ॥అ॥ ఫ్లింత్ ఏరియా కలిగిన అసంపూర్తిగానున్న **ఫ్లాట్ నెం.106** అన్ని సౌకర్యాలు మొ॥ వాటితో. **హద్దులు:** తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం, పడమర: ఉమ్మడి వరండా, ఉత్తరం: శూన్యాకాశం.

తేది: 26-09-2022
ప్రదేశం: ఉయ్యూరు
సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

విజ్ఞాన్ నిరులతో బీటెక్ తరగతులు ప్రారంభం

గుంటూరు రూరల్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త: గుంటూరు నగర శివారు పెదపలకలూరు రోడ్డులోని విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం బీటెక్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా విజ్ఞాన్ విద్యాసంస్థల

అధినేత లావు రత్తయ్య మాట్లాడుతూ తమ కళాశాలలోని అధ్యాపకులు క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను ప్రణాళికాబద్ధంగా అందించడం వల్ల కళాశాలకు మంచి గుర్తింపు వచ్చిందన్నారు. కళాశాల ప్రిన్సిపల్ పాతూరి రాధిక మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ర్యాంకులతో పాటుగా ప్రముఖ బహుళజాతీయ సంస్థల్లో అత్యధిక జీతాలతో ఉద్యోగాలు సంపాదిస్తున్నట్లు వివరించారు. ముఖ్యంగా రూ.40 లక్షల వరకు వార్షిక వేతనాలతో ఉద్యోగాలు సాధించడం హర్షణీయమన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక నృత్యప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వం... అమ్మవారి శరన్నవరాత్రుల ప్రత్యేక అలంకారం

vaartha.com